Enjoy authentic surabhi grand's Biryani
ORDER NOW free delivery +91 98486 89090
Hotel Surabhi Grand maheshwari theatre road, adilabad

ఈకాలం
THE HONEST TELUGU DAILY










ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం హౌసింగ్ బోర్డులో 28 ఏళ్ల తర్వాత ఘనంగా జరిగింది. 1997-98 బ్యాచ్ కి చెందిన డి సెక్షన్ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ లో తిరుగుతూ చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. అందరూ కలిసి ఆనందంగా సహపంక్తి భోజనం చేసి కాసేపు సంతోషంగా గడిపారు. శిశు మందిర్ లో చదవడం గర్వకారణంగా ఉందని, సమాజ సేవతో పాటు ఉత్తమ పౌరులను తయారు చేయడంలో శిశుమందిరాల పాత్ర చాలా గొప్పగా ఉందని పూర్వ విద్యార్థులు కొనియాడారు. ఈ సమ్మేళనానికి లండన్, హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ల నుండి దాదాపు 50మంది పాల్గొన్నారు.

- Devender Nukala



# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆదిలాబాద్

## 1997-98 Batch

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం!